# CHORD'S

## COMMUNITY DEVELOPMENT OUTREACH

HELP HARNESS HARMONISE

CHORD

Liberate... Transform

GLAD TO SHARE A SPECIAL FEATURE ON CHORD'S VISION, MISSION AND ACCOMPLISHMENTS PUBLISHED BY POPULAR TELUGU DAILY 'EENADU'


ఈనాడు
epaper.eenadu.net

# విద్య నేర్పి ఉపాధి చూపి..

• బాలకార్మికులకు కల్పతరువుగా ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ

• 10 బ్రిడ్జ్ స్కూళ్లు, 14 కేంద్రాల్లో నైపుణ్య శిక్షణ

బాల కార్మికులుగా మగ్గుతున్న చిన్నారులను చేరదీసి వారికి విద్యాబుద్ధులు చెప్పించి, అనంతరం వారి స్వయం ఉపాధి వైపు బాటలు వేసేలా తీర్చిదిద్దుతున్నదో స్వచ్ఛంద సంస్థ. జాతీయ బాలకార్మిక పథకం (ఎన్‌సీఎల్‌పీ) వారి సహకారంతో 1998లో ఏర్పాటైన ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ఇప్పటి సుమారు 15 వేల మంది పిల్లలను బాలకార్మిక దుస్థితి నుంచి వేరుచేసి విద్యార్థులుగా తయారు చేసి ఉపాధి వైపునకు నడిపిస్తోంది. 23 ఏళ్లుగా ఈ సంస్థ సాగిస్తున్న ప్రయాణం ఎన్నో సంస్థలకు స్ఫూరిదాయకం.

నైపుణ్య శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందజేసిన సందర్భంగా ఖార్డ్ సంస్థ డైరెక్టర్ మల్లాది సుమన్ దంపతులతో..

**సంస్థ ఉద్దేశం**

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం

**లక్ష్యం**

బాల కార్మికులకు ఉచిత విద్య అందించడం, ఉచిత ఉపాధి శిక్షణ ఇప్పించడం, ఉద్యోగ కల్పనకు కృషి చేయడం

**ఎవరికి శిక్షణ**

• 7 నుంచి 14 సం. వయసులోపు పిల్లలు, పరిశ్రమలు, హోటళ్లలో పనిచేస్తున్న బాలకార్మికులు, ఇతరకారణాలతో చదువు మానేసినవారు
• పోలీసులు ఇతరులు చేరదీసిన వారినీ చేర్చుకుంటారు.
• బ్రిడ్జిస్కూళ్లలో (డ్రాపవుట్లను పైతరగతికి పంపేలా ఏర్పాటు చేసిన విధానం) ఏడాదికి 400 నుంచి 500 మంది విద్యనేర్చుకుంటున్నారు.

**ఏడాదికి 1000 మందికి విద్య**

• పిల్లలను చేరదీసి బ్రిడ్జిస్కూలు విధానం ద్వారా 6, 7 వ తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిస్తారు. అనంతరం 10వ తరగతి వరకు చదివించేందుకు ఈ సంస్థ కార్పొరేట్ సంస్థల సహకారంతో రెండు స్కూళ్లను ఏర్పాటు చేసింది. ఇవి ఒకటి బాచుపల్లి, రెండోది కేపీహెచ్‌బీ కాలనీ సమీపాన గోకుల్ ప్లాట్స్ వద్ద ఉన్నాయి. వీటిలో సుమారు ఏడాదికి 1000 మంది విద్య నేర్చుకుంటున్నారు.
• 10వ తరగతి అనంతరం చదవాలనే ఉద్దేశం ఉన్నవారిని వివిధ స్కూళ్లలో చేర్పిస్తారు. మిగతా వారికి నైపుణ్య ఉపాధి శిక్షణ ఇప్పిస్తారు. ఈ శిక్షణ అందించే క్రమంలో ఇతరులను కూడా ఇందులో చేర్పించుకొని శిక్షణ ఇస్తారు.
• డ్రాపవుట్లను తగ్గించేందుకు సాఫ్ట్‌వేర్ సంస్థల ప్రతినిధులతో ప్రతి శనివారం వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తారు.
• విద్యార్థులకు పుస్తకాలు మొదలుకుని ఏకరూప దుస్తుల వరకు సంస్థ అందజేస్తోంది. ఉచిత భోజన సదుపాయం కల్పిస్తారు.

బాచుపల్లిలోని సంస్థ పాఠశాల

ఎల్లమ్మబండలో శిక్షణలో మహిళలు

బొల్లారంలో స్నేహా కలెక్షన్ శిక్షణ కేంద్రం

**సొంతకాళ్లపై నిలబడే దిశగా..**

కొందరు తల్లిదండ్రులు పోషణ, చదివించే స్తోమత లేక ప్రాథమిక విద్య పూర్తవగానే తిరిగి పనులకు పంపుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఖార్డ్ సంస్థ ఫౌండర్ మల్లాది సుమన్, నిర్వాహకులు మంజులత దంపతులు 2006లో పలు కార్పొరేటర్ సంస్థల సహాయంతో సంస్థ ఆధ్వర్యంలోనే రెండు పాఠశాలలను ఏర్పాటు చేశారు. 2010 సంవత్సరంలో ఉచితంగా నైపుణ్య శిక్షణ తరగతులను ప్రారంభించారు. పార్ట్ టర్మ్ ట్రైనింగ్, ఫుల్‌టైం శిక్షణ తరగతులు మొదలుపెట్టారు.

**64 బ్యాచులకు శిక్షణ**

ఎల్లమ్మబండ, బొల్లారం తదితర ప్రాంతాల్లో ఒక్కొక్క బ్యాచ్‌కు 30 మంది చొప్పున ఇప్పటివరకు 64 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఇందులో 300 వందల మంది సంస్థ ఆధ్వర్యంలో నడుస్తోన్న స్నేహా కలెక్షన్స్, గ్రోత్‌జీన్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొంది టైలరింగ్ వృత్తిలో ఉన్న వారికి పలు సంస్థల ద్వారా పరోక్షంగా పని కల్పిస్తున్నారు.

- అల్విన్‌కాలనీ, న్యూస్‌టుడే

**నైపుణ్య శిక్షణలో..**

• డ్రైవింగ్, టైలరింగ్, కంప్యూటర్ ప్రాథమిక కోర్సులు, రిటైల్ మార్కెటింగ్, కోడింగ్, బ్యూటీషియన్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర కోర్సులు ఉంటాయి.
• ట్రైనింగ్ పూర్తిచేసుకున్న అనంతరం వారి ఇష్టాన్ని బట్టి వివిధ రంగాల్లో ఉద్యోగ కల్పనకు సూచనలిస్తారు.
• ఒక్క టైలరింగ్‌లో మాత్రం సంస్థలోనే ఉపాధి పొందేలా అవకాశమిస్తారు.
• టైలరింగ్ శిక్షణ, ఉపాధి కోసం గ్రోత్‌జీన్ (ఎల్లమ్మబండ), స్నేహా కలెక్షన్ (బొల్లారం) సంస్థల సహకారం తీసుకుంటారు. ఇందులో శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ఇంటి దగ్గరికే మెటీరియల్ అందించి పరోక్ష ఉపాధికి చేయూత నిస్తారు.
• నిరుద్యోగ, ఆసరాలేని మహిళలకు కూడా శిక్షణ కేంద్రాల్లో అవకాశం కల్పిస్తారు. బయటకు రాలేని పరిస్థితి ఉన్న మహిళలకు ఇంటివద్దకే వచ్చి శిక్షణ అందించేలా కృషి చేస్తారు.
• ఇందులో శిక్షణ తీసుకున్న వారితోనే.. స్థానికంగా ఇతరులకు కూడా తరగతులు పెట్టి శిక్షణ అందిస్తారు.

Date : 29/12/2020 EditionName : TELANGANA( CYBERABAD ) PageNo : 04

# CHORD HAS NEW SKILL TRAINING CENTER LAUNCHED AT JAGADGERI GUTTA, HYDERABAD

## కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి



కుత్బుల్లాపూర్(ఆదాబ్ హైదరాబాద్): కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గాజుల రామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ఆర్జీకే కమిటీ హాల్ వద్ద ఖార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో స్థానిక నాయకుడు గంగ సంతోష్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ,స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇందుకు ముందుకొచ్చిన సంస్థ అధినేతలను అభినందించారు. ఇలాంటి సువర్ణ అవకాశాన్ని మహిళలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేతలు సుమన్ మల్లాది,మంజులత మల్లాది మరియు ఆర్జీకే సమైక్య అధ్యక్షురాలు సరస్వతి,ఆర్జీకే అధ్యక్ష,కార్యదర్శులు జి.ప్రభాకర్,వి.శ్రీనివాస్, కే.నవీన్, రంజాన్,పరశురామ్, నర్సింహా రెడ్డి,జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ఆదాబ్ హైదరాబాద్
Mon, 15 February 2021
epaper.aadabhyderabad.in/c/58454108

CHORD is Happy to share on 14th February it has started another batch of tailoring under Its Skill program and women empowerment segment at Jagadgirigutta community hall. It was officially been launched by Quthbullapur MLA Sri.K.P Vivekanand garu. He appreciated CHORD 's activities and services .He assured that his and his teams support will always be there. He asked the women to make good use of the program and get self confident and be a pillar of support to the family.

ఈనాడు
epaper.eenadu.net

## కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**జగద్గిరిగుట్ట, న్యూస్‌టుడే:** పేదలకు చేయూతనిచ్చేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో కార్డ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుమన్, మంజులత ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కార్పొరేటర్ జగన్‌తో కలసి ఆదివారం కేంద్రాన్ని ప్రారంభించారు. 50 మంది పేదలకు ఉచితంగా బియ్యం, నిత్యావసరాలు అందజేశారు.

Date : 15/02/2021
EditionName : TELANGANA ( CYBERABAD ) PageNo : 05

# CHORD HAS DISTRIBUTED GRADUACTION CERIFICATES , DRY RATION AND CARE KITS TO 40 FAMILIES AT JAGADGERIGUTTA, HYDERABAD

ఈనాడు
epaper.eenadu.net

టకు నగదుతో వెళ్లేవారిని లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని చెప్పారు.



అందుకున్న ధ్రువపత్రాలతో మహిళలు

## మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్టలో సీహెచ్‌ఓఆర్‌డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తిచేసుకున్న 43 మంది మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం 100 మంది మహిళలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుమన్, మంజులత పాల్గొన్నారు.

eenadu epaper

Date : 28/08/2021 EditionName : TELANGANA ( CYBERABAD ) PageNo : 05

## ఖార్డు సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ ఉపాధి శిక్షణా ధ్రువపత్రాల ను పంపిణీ

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 26,(వార్తాప్రభ):** గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప లో గురువారం ఖార్డు సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్ ఉపాధి శిక్షణా ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని శిక్షణా ధ్రువ పత్రాలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ యొక్క సేవా సమితి ఆధ్వర్యంలో గత 6 నెలలుగా టైలరింగ్ ఉపాధి శిక్షణ పొందిన మహిళలకు పత్రాలు అందజేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజులత, మల్లాద్రి, సుమన్, మరియు నాయకులు గంగా సంతోష్, గార్లపాటి ప్రభాకర్, ఆంజనేయులు, వనం శీను, విట్టల్ ముదిరాజ్, బాలరాజ్, రజియా బేగం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




Fourty five such enterprising women trained in our Rebuild Project (Launched in collaboration with Microsoft) have received certificates in a grand and glittering graduation ceremony held at Rajeev Gruha Kalpa, Jagadgeri gutta, Hyderabad. Speaking on the occasion our Chief Guest Mr.K.Jagan garu (Coroporater , at Jagadgeri gutta) appreciated the painstaking community development activities undertaken by CHORD in positively impacting the lives of the marginalized communities in Jagadgeri gutta over the years.

## MEANS FOR EARNING EQUIPMENT (FOR CREATING LIVELIHOOD OPPORTUNITIES) DISTRIBUTED TO 33 COVID-19 HIT SLUM FAMILIES BY HONOURABLE MLA SRI.ARIKEPUDI GANDHI AT YELLAMMABANDA SLUM, HYDERABAD

# సమాజ సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయం

**- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



వీల్‌చైర్స్ అందజేత కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, మల్లాది సుమన్ తదితరులు

ఆల్విన్‌కాలనీ, ఆగస్టు 28 (ప్రభ న్యూస్): సామాజిక దృక్పథంతో సమాజ సేవ చేయడానికి ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శనివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లో ఖార్డ్ సంస్థ కార్యాలయం వద్ద సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, మంజులత మల్లాది ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్‌చైర్స్, పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, నిత్యవసర సరకులను అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రంగారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖార్డ్ సంస్థ వ్యవస్థాపకులు మల్లాది సుమన్, మంజులతలను ఆదర్శంగా తీసుకోవాలని, వీరు ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్, దొడ్ల రామకృష్ణగౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, కాశీనాథ్‌యాదవ్, షౌకత్‌అలీమున్నా, భాస్కర్, యాదగిరి, అగ్రవాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఆంధ్రప్రభ Sun, 29 August 2021
https://epaper.prabhanews.com/c/62778077

### వికలాంగులకు వీల్ చైర్స్, పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు మరియు నిత్యావసర సరుకులు పంపిణీ







(సిద్దిపేట మిర్రర్), 124 డివిజన్ పరిధిలోని పి.జె.ఆర్ నగర్ లోని ఖార్డ్ సంస్థ కార్యాలయం వద్ద సంస్థ వ్యవస్థాపకులు శ్రీ సుమన్ మల్లాది మరియు శ్రీమతి మంజులత మల్లాది ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి వికలాంగులకు వీల్ చైర్స్, పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు మరియు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, చిన్నోళ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, సి. హెచ్ .భాస్కర్, యాదగిరి, అగ్రవాసు, గుడ్ల శ్రీనివాస్, సిద్దయ్య, నరసింహులు, కటికరవి, దేవేందర్, అదమ్, మారుతి, మధులత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

సిద్ది పేట మిర్రర్

**ప్రకంపన**

# వీల్ చైర్స్, కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు పంపిణీ





**కూకట్ పల్లి, ప్రకంపన ప్రతినిధి :** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని పి.జె.ఆర్ నగర్ లోని ఖార్డ్ సంస్థ కార్యాలయం వద్ద సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది మరియు మంజులత మల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి వికలాంగులకు వీల్ చైర్స్, పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు మరియు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, చిన్నోళ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, సిహెచ్.భాస్కర్, యాదగిరి, అగ్రవాసు, గుడ్ల శ్రీనివాస్, సిద్దయ్య, నరసింహులు, కటికరవి, దేవేందర్, అదమ్, మారుతి, మధులత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

MEANS FOR EARNING EQUIPMENT (FOR CREATING LIVELIHOOD OPPORTUNITIES) OF TEN STREET VENDING CARTS HAVE BEEN DISTRIBUTED TO COVID-19 HIT SLUM FAMILIES THROUGH THE HANDS OF GHMC CORPORATOR,SRI. DODLA VENKATESH GOUD GARU AT YELLAMMABANDA SLUM, HYDERABAD

## నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కార్పొరేటర్



డి ఎన్ బి న్యూస్ 124 డివిజన్ ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కూకట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14-21 ముఖ్య అతిథిగా విచ్చేసి పి.జె.ఆర్ నగర్ లోని ఖార్డ్ సేవ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ మల్లాది సుమన్ అద్వర్యంలో టైలరింగ్ ట్రెనింగ్ లో ఉన్న 40 మంది మహిళలకు నిత్యావసర వస్తువులు మరియు 10 మంది నిరుపేదలకు తోపుడు బండ్లు కార్పొరేటర్ చేతుల మీదగా పంచడం జరిగింది. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్ అగ్రవాసు, యాదగిరి, మహేష్, వాసుదేవ్ రావు, పోశెట్టిగౌడ్, మీరయ్య, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## నిత్యావసర సరుకులు.. తోపుడు బండి పంపిణీ

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

పీజేఆర్ నగర్‌లోని ఖార్డ్ సేవాసంస్థ ఆధ్వర్యంలో 40 మంది మహిళలకు, 10 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు, తోపుడు బండ్లను ముఖ్య అతిథిగా హాజరైన ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్లవెంకటేశ్‌గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఖార్డ్‌సేవా సంస్థ వ్యవస్థాపకులు మల్లాది సుమన్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్ అగ్రవాసు, యాదగిరి, మహేష్, వాసుదేవ్‌రావు, పోశెట్టిగౌడ్, మీరయ్య, సాయిగౌడ్ పాల్గొన్నారు.


నవతెలంగాణ Wed, 15 September 2021
https://epaper.navatelangana.com/c/63119053

## EDUCATION NEEDS AND COVID-19 CARE KITS DISTRIBUTED TO 200 CHILDREN AT GOKULPLOTS, HYDERABAD



# విద్యార్థులకు కొవిడ్ కేర్ కిట్ల పంపిణీ

మియాపూర్, న్యూస్‌టుడే: మియాపూర్ గోకుల్ ప్లాట్స్‌లోని దిశ కార్డ్ సంస్థ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, కొవిడ్ కేర్ కిట్లు అందజేశారు. ఖార్డ్ సంస్థ పేద పిల్లల కోసం నిర్వహిస్తున్న పాఠశాలలో ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు, కొవిడ్ కేర్‌కు పరికరాలు అందజేశారు. పేద, కార్మికుల పిల్లల కోసం ఖార్డ్ సంస్థ దిశ పేరుతో పాఠశాలలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖార్డ్ సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, సంస్థ డైరెక్టర్ మంజులత, ముత్తూట్ సంస్థ ప్రతినిధులు జితేందర్ అంగర్వాల్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోటబుక్స్ పంపిణీ

హఫీజ్‌పేట్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లోని ఖార్డ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం దిశ పాఠశాల విద్యార్థులకు ముత్తూట్ ఫైనాన్స్, సీఎస్ఆర్ సౌజన్యంతో స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, శానిటైజర్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖార్డ్ సంస్థ సామాజిక సేవ చేయడం అభినందనీయమన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం ఖార్డ్ సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, మంజులత మల్లాదిలను ఆయన సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

సాక్షి Fri, 29 October 2021 https://epaper.sakshi.com/c/64027730



# పేద విద్యార్థుల చదువుకు సామాజిక సేవతో ఆదుకోవాలి

మన తెలంగాణ/మాదాపూర్: పేద విద్యార్థుల చదువు సామాజిక సేవతో ఆదుకోవడం ఎంతో గొప్ప విషయమని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌ప్లాట్స్ కాలనీలో ఖార్డ్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దిశ పాఠశాల విద్యార్థులకు ముత్తూట్ ఫైనాన్స్ వారి సిఎస్ఆర్ ఫండ్ సౌజన్యంతో స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, పెన్నులు, కొవిడ్ కిట్‌లను విద్యార్థులకు అందించే కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, పాఠశాల యాజమాన్యంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో విద్యా అనేది చాలా ముఖ్యమన్నారు. అందుకు పేద విద్యార్థుల చదువుకు ఖార్డ్ సంస్థ చేస్తున్న సేవలు అద్భుతం అన్నారు. గోకుల్‌ప్లాట్స్ కాలనీలో దిశ స్కూల్‌లోని విద్యార్థుల చదువుకు కృషి చేస్తున్న ముత్తూట్ ఫైనాన్స్‌కు అభినందనలు తెలిపారు. పేద విద్యార్థులు, పేద ప్రజల అభివృద్ధికి సామాజిక సేవతో ముందుకు వచ్చి కృషి చేయాలన్నారు. సమాజం పట్ల సేవ చేయాలనే వారు ఖార్డ్ సంస్థ నిర్వాహకులకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ సంస్థ నిర్వాహకులు సుమన్ మల్లాది, మంజులత మల్లాది, నాయకులు సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్, రాంచందర్, కాలనీ అధ్యక్షులు సాంబయ్య, పితాని శ్రీనివాస్, లక్ష్మి , అప్పారావు, ప్రభాకర్, జెవి రావు, వెంకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

www.manatelangana.news మన తెలంగాణ Fri, 29 October 2021 https://epaper.manatelangana.news/c/64019483

CSR donation to children by Muthoot Finance. School bags, note books and Covid-19 care kits being handed over to 173 children at DISHA-CHORD school by guest of honor Sri Arekapudi Gandhi Garu (MLA - Serilingampally), Mr. Laxminarayana Yamagani (Manager - CSR, Muthoot Finanace), Mr. Jeetender Agarwal (Regional Manager - Muthoot Finanace), Mr. Jitendra Kumar (Zonal manager - Muthoot Finanace) and Mr. Vinod Kumar (COO - Muthoot Finanace) in the presence of Mr. Suman Malladi (Founder and President - CHORD) and Mrs. Manjulatha Malladi (Director - CHORD).

# COVID-19 RELIEF MISSION 2021: CHORD HAS DISTRIBUTED DRY RATION AND HEALTH CARE KITS TO 200 FAMILIES AT INIDIRANGAR COLONY, HYDERABAD

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**బాలానగర్, నవంబర్ 27 (పీపుల్స్ న్యూస్):** కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలానగర్ డివిజన్‌లోని ఇంద్రానగర్ లో కార్డ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో 200 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో టీఆర్ ఎస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన ఉంటుదని, కరోనా విజృంభణ సమయంలో ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. అదేవిధంగా కార్డ్ సంస్థ నిర్వహాకులు నియోజక వర్గంలోని నిరుపేదలు నివశించే ఇందిరా నగర్ లో నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కార్డ్ స్వచ్ఛంద సంస్థ అధినేత సుమన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన సొంత నిధులతో ఎంతో మందిని ఆదుకున్నారని, భవిషత్ లో కార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరి కొందరికి సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్డ్ సేవా సంస్థ అధినేత సుమన్ మల్లాది, మంజుల మల్లాది మరియు డి. పి కె. బాబు పాల్గొన్నారు.



## సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు ప

**నేటికేసరి:** కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ శనివారం కార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 200 పేద కుటుంబాలకు శనివారం కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు చేతుల త్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను లో టిఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన పేర్కొన్నారు. అదేవిధంగా కార్డ్ సంస్థ వారు నియోజకవర్గంలోని నిరుపేద కాలనీ అయిన ఇందిరా నగర్ లో నిత్యవసర వస్తువులు, బియ్యం పంపిణీ చే హర్షణీయమన్నారు. కార్డ్ సంస్థ సభ్యులను అభినంది అనంతరం కార్డు స్వచ్ఛంద సంస్థ అధినేత సుమన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన నిధులతో ఎంతోమందిని ఆదుకున్నారని, ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉంటూ వారి సమస్యలను ప పరిష్కరిస్తున్నారని అన్నారు.

భవిష్యత్తులో కార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరింత స సహాయం చేస్తామని తెలిపారు.

CHORD distributed dry ration, and health care kits, with the help of another renowned non for profit organization called Ashray-Akruti. The distribution of doles was carried out in the presence of chief guest honorable MLA Sri. Madhavaram Krishna Rao Garu.

## స్వచ్ఛంద సంస్థలు నిరుపేదలను ఆదుకోవడం అభినందనీయం






**● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

బాలానగర్, నవంబర్ 27 (నినాదం న్యూస్)

కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలానగర్ డివిజన్ లోని ఇంద్రానగర్ లో కార్డ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో 200 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో టీఆర్ ఎస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన ఉంటుదని, కరోనా విజృంభణ సమయంలో ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. అదేవిధంగా కార్డ్ సంస్థ నిర్వహాకులు నియోజక వర్గంలోని నిరుపేదలు నివశించే ఇందిరా నగర్ లో నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కార్డ్ స్వచ్ఛంద సంస్థ అధినేత సుమన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన సొంత నిధులతో ఎంతో మందిని ఆదుకున్నారని, భవిషత్ లో కార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరి కొందరికి సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్డ్ సేవా సంస్థ అధినేత సుమన్ మల్లాది, మంజుల మల్లాది మరియు డి. పి కె. బాబు పాల్గొన్నారు.

నినాదం NINADAM MAIN - 28 Nov 2021 - Page 3

# CHORD EXTENDS SUPPORT TO 200 MIGRANT LABOURERS AND SLUM DWELLERS AT JAGADGIRIGUTTA, HYDERABAD



4 శనివారం 04-12-2021

స్వచ్ఛంద సంస్థల సహకారంతో కుట్టు మిషన్ లు, తోపుడు బండ్లు, నిత్యావసరాలను పంపిణీ చేసిన మంత్రి, ఎమ్మెల్యే...

అనుదిన వార్త ప్రతినిధి కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని ఆర్ జి కె వద్ద కార్డ్ సంస్థ అధినేతలు సుమన్ మల్లాది,మంజులత మల్లాది మరియు ఆశ్రయ అకృతి స్వచ్ఛంద సంస్థల సహకారంతో రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ లు, తోపుడు బండ్లు, నిత్యావసరాలను మంత్రి మల్లారెడ్డి మరియు ఎమ్మెల్యే కేపి వివేకానంద్, ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి పంపిణీ చేశారు. కార్డ్ మరియు ఆశ్రయ అకృతి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 200 మందికి 17 రకాలతో కూడిన నిత్యవసర వస్తువులు, 14 మందికి కుట్టు మిషన్ లు, 10 మందికి తోపుడు బండ్లు, 5 మందికి ఐరన్ బాక్స్ లు, 5 మంది వికలాంగులకు, పెద్దలకు వీల్ చైర్లను వారు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల మేలు కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సంతోషకరం అన్నారు. కుట్టు మిషన్ ల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశం దక్కుతుందన్నారు. సేవా దృక్పథంతో ఇంతటి మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. అదే విధంగా మహిళలకు వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించి మహిళా భవనం ఏర్పాటు చేయిస్తామని, అందుకు అవసరమైన నిధులు సమకూర్చుతామన్నారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ ఫౌండర్ %౮% ప్రెసిడెంట్ మల్లాది సుమన్, డైరెక్టర్ మల్లాది మంజులత, ఆశ్రయ ఆకృతి ఫౌండర్ %౮% ప్రెసిడెంట్ డిపికె బాబు మరియు స్థానిక నాయకులు వేణు యాదవ్, ఎత్తరి మారయ్య, హజ్రత్ అలీ, ఆర్ జి కె ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, నవీన్, ప్రభాకర్, వణం శ్రీనివాస్, రంజాన్, పరశురాములు, కుమార్, సంగప్ప, రామ్మోహన్ గౌడ్, విఠల్, సయ్యద్ సాజిత్, సరస్వతి, రజియా, అశ్విని, మాధవి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛంధ సంస్థల సహకారంతో

కుట్టు మిషన్‌లు,తోపుడు బండ్లు, నిత్యావసర సరుకులను పంపిణీ

మెట్రో న్యూస్, కుత్బుల్లాపూర్ ప్రతినిధి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జికే)సముదాయంలో "ఖార్డ్" మరియు "ఆశ్రయ ఆకృతి" స్వచ్ఛంద సంస్థల సహకారంతో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ లు,తోపుడు బండ్లు, నిత్యావసరాలను శుక్రవారం మంత్రి మల్లారెడ్డి,ఎమ్మెల్యే కేపి వివేకానంద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి పంపిణీ చేశారు.ఖార్డ్ మరియు ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 200 మందికి 17 రకాలతో కూడిన నిత్యవసర వస్తువులు, 14 మందికి కుట్టు మిషన్ లు, 10 మందికి తోపుడు బండ్లు,5 మందికి ఐరన్ బాక్స్ లు,5 మంది వికలాంగులకు, పెద్దలకు వీల్ చైర్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల మేలు కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సంతోషకరం అన్నారు. కుట్టు మిషన్ ల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశం దక్కుతుందన్నారు. సేవా దృక్పథంతో ఇలాంటి మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ మల్లాది సుమన్,డైరెక్టర్ మల్లాది మంజులత,ఆశ్రయ ఆకృతి ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ డిపికె బాబు మరియు స్థానిక నాయకులు వేణు యాదవ్, ఎత్తరి మారయ్య,హజ్రత్ అలీ,ఆర్జికే టీఆర్ఎస్ ప్రసిడెంట్ గంగా సంతోష్ కుమార్,కరికే నవీన్,ఆర్జికే మాజీ ప్రసిడెంట్ ప్రభాకర్,మాజీ జెనరల్ సెక్రటరీ వణం శ్రీనివాస్, రంజాన్,పరశురాములు, కుమార్, సంగప్ప,రామ్మోహన్ గౌడ్,విఠల్,సయ్యద్ సాజిత్,బాన్నాద వెంకటేష్, సరస్వతి,రజియా,అశ్విని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

CHORD collaborated with Ashray Akruti and distributed dry ration, health care kits and means for earning tools (Sewing machines, iron boxes and street vending carts) to 200 migrant laborers and slum dwellers at Jagadgirigutta Hyderabad. The distribution was carried out in the presence of Sri. Ch. Malla Reddy Garu (Honorable minister of labor and employment, Telangana), and Sri. K. P. Vivekananda Garu (MLA, Quthubullapur constituency of Medhcal-Malkajgri Mandal, Telangana).

# CHORD DISTRIBUTES DRY RATION, HEALTH CARE KITS, AND MEANS FOR EARNING TOOLS TO 160 SLUM DWELLING FAMILIES AND WHEELCHAIRS TO DIFFERENTLY ABLED PEOPLE AT YELLAMMA BANDA, HYDERABAD WITH THE SUPPORT OF UBS.


ఖార్డ్ సంస్థ సేవలు అభినందనీయం

కుట్టుమిషన్ ఇస్తున్న ఎమ్మెల్యే గాంధీ

Date : 29/12/2021 EditionName : TELANGANA( CYBERABAD ) PageNo :


'కార్డ్' సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేత


వీల్ చైర్లు, కుట్టు మెషిన్ల పంపిణీ


అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ.


6 మన తెలంగాణ | www.m

నిరు పేదలకు నిత్యావసర సరుకుల అందజేత

CHORD distributed dry ration, health care kits to 160 families with the help of **UBS** and **m**eans **f**or **e**arning tools also sponsored by **UBS** to families who are part of **SWECHA** project (an initiative sponsored by **UBS** and executed by CHORD) in the presence of Sri. Arikepudi Gandhi (MLA Serlingampally constituency, Hyderabad). Wheelchairs were distributed to physically challenged people by CHORD through the hands of Sri. Simer Singh (MD, UBS), and Sri. Padmanabham (Sr. Director, UBS).

# INAUGURATION OF SKILL BHARAT TAILORING INSTITUTE, DISTRIBUTION OF MEANS FOR EARNING TOOLS, DRY RATION, AND HEALTH CARE KITS AT INDIRANGAR COLONY, HYDERABAD



శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ వార్తలు

## స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి):

**కరాటే, కుంగ్‌ఫూలో ప్రతిభ చూపిన విద్యార్థులు**

కూకట్‌పల్లి, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి):



స్వచ్ఛంద సంస్థల

## సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

● 'ఆశ్రయ్-ఆకృతి' ఆధ్వర్యంలో నిత్యావసరాలు, వీల్‌చైర్లు పంపిణీ

దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సంస్థ సభ్యులు

కూకట్‌పల్లి, డిసెంబర్14: బాలానగర్ డివిజన్ పరిధి ఇందిరానగర్‌లో నిరుపేదలకు ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 200 మంది నిరు పేదలకు నిత్యావసర సరుకులు, దివ్యాంగులకు వీల్ చైర్లు పది మందికి తోపుడు బండ్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్డ్, ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు చేస్తున్న సేవలను అభినందించారు. సాటి మనిషికి సహాయం చేయాలన్న తలంపుతో ఇంత మందిని ఆదుకోవడమే కాకుండా వారికి ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించి ఉద్యోగ కల్పన చేయడం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం కార్డ్, ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుమన్, మంజులత, పి. కె. బాలు మాట్లాడుతూ.. ఇందిరానగర్‌లోని ప్రతి ఒక్కరికి వైద్య సేవలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శాఖయ్య, బస్తీ నాయకుడు గోవు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: నిరుపేదలకు కార్డ్, ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొనియాడారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్‌లోని నిరుపేదలకు కార్డ్, ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 200 మందికి నిత్యావసర సరుకులు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, 10 మందికి తోపుడు బండ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ..మానవ సేవే మాధవ సేవ అన్న నానుడికి నిదర్శనంగా నిలుస్తున్నారని కొనియాడారు. సేవా కార్యక్రమాలను తనవంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉండుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, సభ్యులు సుమన్, మంజులత, పి.కె.బాబు, టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శాకయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHORD has started **Skill Barat** (training institute to train and empower women by teaching them tailoring), distributed **m**eans **f**or **e**arning tools (push carts, iron boxes, and sewing machines), wheel chairs for the diffrently abled slum dwellers and collaborated with Ashray Akruti to distribute dry ration, and health care kits to 200 more people at Indiranagar, Kukatpally in the presence of chief guest Sri. Madhavaram Krishna Rao Garu (Honorable MLA, Kukatpally) and Sri. A. Ravindar Reddy (Corporator, Balanagar division).

# CHORD DISTRIBUTES DRY RATION, HEALTH CARE KITS, AND MEANS FOR EARNING TOOLS TO 160 SLUM DWELLING FAMILIES AND WHEELCHAIRS TO DIFFERENTLY ABLED PEOPLE AT YELLAMMA BANDA, HYDERABAD WITH THE SUPPORT OF UBS.



సమాజ హితం కోసం

## సేవ చేయడం అభినందనీయం

కుట్టుమిషన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల, సంస్థ సభ్యులు

ఆల్విన్‌కాలనీ, డిసెంబర్ 28 (ప్రభ న్యూస్) : ఖార్డ్ సంస్థ పేద ప్రజలకు సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని, సమాజం కోసం ఏదో చేయాలనే తపన వలన సమాజ హితం కోసం సమాజ సేవలు చేయడం చాలా గొప్ప విషయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మంగళవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లోని ఖార్డ్ సంస్థ కార్యాలయం వద్ద సంస్థ వ్యవస్థాపకులు మల్లాది సుమన్, మంజులత మల్లాది ఆధ్వర్యంలో యూబీఎస్ సంస్థ ఎం.డి.సిమర్ డి.సింగ్, డైరెక్టర్ యండూరి పద్మనాభం సహకారంతో వికలాంగులకు వీల్‌చైర్స్, పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఇస్త్రీపెట్టెలు, తోపుడు బండ్లు, నిత్యవసర సరకులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ రంగారావులతో కలిసి ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని, సామాజిక దృక్పథంతో సమాజ సేవ చేయడానికి ముందుకురావడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, సమ్మారెడ్డి, శ్రీనివాస్, కాశీనాథ్‌యాదవ్, జిల్లా గణేష్, మోజెస్, వెంకట్‌నాయక్, రాములుగౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

Wed, 29 December 2021
https://epaper.prabhanews.com/c/65260588



ఈనాడు
epaper.eenadu.net

## ఖార్డ్ సంస్థ సేవలు అభినందనీయం

ఆల్విన్‌కాలనీ, న్యూస్‌టుడే: నిరుపేదలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చిన ఖార్డ్ సంస్థ సేవలు అభినందనీయమని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ, యూబీఎస్ సంస్థ ఎం.డీ సిమర్ డీ.సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ.. మంగళవారం పనిముట్లు, చక్రాల కుర్చీలు, కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలను అందజేశారు. మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి.. కుట్టుమిషన్లు అందజేస్తున్నందుకు సంస్థ డైరెక్టర్ సుమన్, మంజులత మల్లాది దంపతులను.. ఎమ్మెల్యే అభినందించారు. సంస్థ పాఠశాలలో చదువుతున్న 100మంది విద్యార్థులకు 17 రకాల నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో యూబీఎస్ సంస్థ డైరెక్టర్ పద్మనాభం, ఖార్డ్ సంస్థ ఎల్లమ్మబండ నిర్వాహకులు మీరయ్య, మాజీ కార్పొరేటర్ రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ప్రధాన కార్య

కుట్టుమిషన్ ఇస్తున్న ఎమ్మెల్యే గాంధీ

Date : 29/12/2021 EditionName : TELANGANA( CYBERABAD ) PageNo :



## 'కార్డ్' సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే అరెకపూడీ గాంధీ

దిశ, శేరిలింగంపల్లి : కార్డ్ సంస్థ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే అరెకపూడీ గాంధీ అన్నారు. కార్డ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మల్లాది సుమన్ మంజులత దంపతులు, యూబీఎస్ సంస్థ ఎండీ సిమర్ డి సింగ్, డైరెక్టర్ యండూరి పద్మనాభం సహకారంతో మంగళవారం అల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్‌లోని కార్యాలయం వద్ద గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా రెండోవసారి దివ్యాంగులకు వీల్ ఛైర్స్, మహిళలకు కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు అండగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తుంనందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్డ్ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది మాట్లాడుతూ.. ప్రస్తుతం కార్డ్ సంస్థలో 100 మందికి కుట్టుమిషన్ ట్రైనింగ్ పూర్తయిందని, మరో 40 మంది ట్రైనింగ్‌లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కాశీనాథ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## వీల్ ఛైర్లు, కుట్టు మెషిన్ల పంపిణీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఖార్డ్ సంస్థ సేవలు అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఖార్డ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మల్లాది సుమన్ మంజుల దంపతులు యూబీసీ సహకారంతో మంగళవారం అల్విన్ కాలనీలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు, వికలాంగులకు వీల్‌చైర్లు, కుట్టుమెషిన్లు, తోపుడు బండ్లు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సంస్థకు సహకరించిన యూబీసీ వారిని సన్మానించి సంస్థ వ్యవస్థాపకులు మల్లాది సుమన్ మంజుల దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రంగారావు, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్, సీనియర్ నాయకులు జిల్లా గణేష్, మోజెస్, అగ్గవాసు, వెంకట్ నాయక్, రాములుగౌడ్, యాదగిరి, దుర్గేష్, జగదీష్, మల్లేష్, దేవేందర్, ఇంతియాజ్, సాయి గౌడ్, కరణ్ సింగ్, షకీల్ మున్న, నాగరాజు, ఖైసర్, ఖాజా, ఫారూఖ్, అంజిలయ్య మహిళా నాయకులు శిరీష సత్తూర్, రాజ్యలక్ష్మి, మధులత, స్వరూపారాణి, ఎస్.కె బీబీ, నస్రీన్, దేవి, లావణ్య, స్వప్న, వరలక్ష్మి, ప్రీతి, స్వరూప, ఖార్డ్ సంస్థ నిర్వాహకులు మీరయ్య సభ్యులు పాల్గొన్నారు.

r.navatelangana.com
Wed, 29 December 2021
https://epaper.navatelangana.com/c/65255515

CHORD distributed dry ration, health care kits to 160 families with the help of **UBS** and **m**eans **f**or **e**arning tools also sponsored by **UBS** to families who are part of **SWECHA** project (an initiative sponsored by **UBS** and executed by CHORD) in the presence of Sri. Arikepudi Gandhi (MLA Serlingampally constituency, Hyderabad). Wheelchairs were distributed to physically challenged people by CHORD through the hands of Sri. Simer Singh (MD, UBS), and Sri. Padmanabham (Sr. Director, UBS).

# CHORD DISTRIBUTES DRY RATION, HEALTH CARE KITS AND BLANKETS TO 121 SLUM DWELLING FAMILIES AT AMRUTHA NAGAR, BALA NAGAR, HYDERABAD.

ఈనాడు
epaper.eenadu.net



**పేదలకు నిత్యావసరాలు**

ఫతేనగర్, న్యూస్‌టుడే: కార్డ్, ఆశ్రయ, ఆకృతి సంస్థల ఆధ్వర్యంలో మల్లాది సుమన్, మంజులత, బాబు తదితరులు గురువారం అమృనగర్ తాండా వాసులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 125 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 వేల విలువ చేసే కిట్లు, దుప్పట్లు అందించారు.

Date : 31/12/2021
EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo :

**నిరు పేదలకు సాయపడటం అభినందనీయం**



రేషన్, దుప్పట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: ఫతేనగర్ డివిజన్‌లో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అమృత తండాలో కార్డ్, ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థల ద్వారా షెడ్యూల్ ట్రైబ్స్‌కు చెందిన 125 మంది నిరుపేద కుటంబాలకు 2 వేల విలువైన నిత్యావసర వస్తువులు, దుప్పట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సుమన్, బాబు చేస్తున్న సేవలను కొనియాడుతూ వారిని అభినందించారు.

సాక్షి హైదరాబాద్
Fri, 31 December 2021
https://epaper.sakshi.com/c/65298259

CHORD partnered with Ashray Akruti and distributed dry ration kits consisting of items, health care kits, and blankets to 121 families at Amrutha Nagar, Bala Nagar, Hyderabad in the presence of chief guest Sri. Madhavaram Krishna Rao Garu (Honorable MLA, Kukatpally)